విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
శుక్రవారం 6 ఫిబ్రవరి 2026

# శ్రీశైలం డ్యామ్ కు భూములు కోల్పోయింది రాయలసీమే

- కృష్ణా జలాలపై అత్యధిక భూములున్నది రాయలసీమదే
- రాయలసీమ హక్కులు కాపాడుకోవడం మన బాధ్యత మాజీ ఎమ్మెల్యే





ఆత్మకూరు, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం పోతిరెడ్డిపాడు కు గురువారం రోజున వైఎస్ఆర్సిపి పోరుబాటుకు పిలుపునివ్వగా ఈ బహిరంగ సభలో ప్రజా సంఘాలు రైతు సంఘాలతో నాయకుడు పాల్గొన్నారు. ఈ పోరు బాటలో బహిరంగ సభలో రాప్తాడు మాజీ ఎంఎల్ఎ, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ 'ఎవరబ్బ జాగీరు కృష్ణా జలాలు. అవి రాయలసీమ హక్కు. శ్రీశైలం డ్యాంకు భూములు కోల్పోయింది రాయలసీమ. కృష్ణా జలాలపై అత్యధిక భూములున్నది రాయలసీమ. రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించింది దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాత్రమే. సాగు,తాగునీటి హక్కుల కోసం పోతిరెడ్డిపాడు నుంచే పోరాటం మొదలు పెడదామని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోతిరెడ్డిపాడు లో జరిగిన బహిరంగ సభలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. గాలేరు--నగరి, హంద్రీనీవా, ఎస్ఆర్‌బీసీ, తెలుగుగంగ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కలలుగన్న మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. ఆయన వచ్చినాకే ప్రాజెక్టులు చూస్తున్నాం. మహానేత పుణ్యంతోనే అనంతపురం జిల్లాలో నీళ్లు చూస్తున్నాం. ఆయన వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ప్రాజెక్టులు ఊపందుకున్నాయి. అంతమాత్రాన నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేయలేదు. అన్నదమ్ముల్లా బేషజాలు లేకుండా కలిసి బతుకుదాం అన్నాడు. ఆ ప్రాంతానికి నీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేశాడు.

ఆయన చనిపోయిన తర్వాత ఏరోజూ ప్రాజెక్టుల గురించి, రైతుల గురించి ఆలోచించని చంద్రబాబు రాయలసీమపై కక్షగట్టి ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల పనులు జరగకుండా ఆపుతూ వచ్చాడు. చంద్రబాబుతో కుమ్మక్కై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఆపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటున్నారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య ఉండాలి కాబట్టి బయటకు చెప్పలేదంటున్నాడు. ఇద్దరూ దొంగతనంగా గూడుపుఠాని చేసుకున్నారు. శ్రీశైలం డ్యాంపైనున్న నీటిని తెలంగాణకు అప్పగిస్తామని సీఎం చంద్రబాబు, ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతున్నారు. రాయలసీమ కోసం గోదావరి--బనకచెర్ల ప్రాజెక్టును కొత్తగా తీసుకొస్తారట. పోలవరం ప్రాజెక్టు డీపీఆర్ అప్రూవ్ కాగానే ఎగువ రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ 88 టీఎంసీల పోలవరం కుడికాలవ నుంచి కృష్ణా బేసిన్‌లోకి వస్తున్నాయో అందులో 44 శాతం మాకు హక్కులున్నాయంటూ డీపీఆర్ చేసుకుని అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నారు. తెలంగాణలో అప్పటిదాకా ఎలాంటి అప్రూవ్ లేని పాలమూరు రంగారెడ్డి, దిండి ప్రాజెక్టులకు హక్కు కల్పించాలంటూ సీడబ్ల్యూసీకి వారు నివేదిక ఇచ్చారు. ఇప్పుడు గోదావరి--బనకచెర్ల ప్రాజెక్టుకు 200 టీఎంసీలు తరలిస్తామంటే...గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు మళ్లీ 88 టీఎంసీలు మాకు హక్కు కల్పించాలంటూ కర్నాటక నుంచి వచ్చే తుంగభద్ర జలాలను ఆపే పరిస్థితి ఉంటుంది. గోదావరి బేసిన్ వాటర్‌ను కృష్ణా బేసిన్‌కు తరలిస్తే ఎగువ రాష్ట్రాలకు హక్కులొస్తాయి. కాబట్టి ముందుగా కృష్ణా, తుంగభద్ర నదులపై మనం నిర్మించాల్సిన ప్రాజెక్టులుర, తవ్వాల్సిన కాలువలు, ఇవ్వాల్సిన ఆయకట్టు సంపూర్ణంగా నిర్మాణం పూర్తయ్యేదాకా కడుపుకు అన్నం తినేవాడెవడూ ఇలాంటి గోదావరి--బనకచెర్ల లాంటి ప్రాజెక్టును ప్రతిపాదించడు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనే డీపీఆర్ అయింది. కానీ శ్రీశైలం డ్యాం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 10 లక్షల ఎకరాలకు సాగునీరు, గాలేరు--నగరి నుంచి హంద్రీనీవా చివరి జలాలైన చిత్తూరు జిల్లాకు 20 టీఎంసీల నీరు ఇచ్చే ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి, గుండ్రేవుల ప్రాజెక్టు పూర్తయిన తర్వాతనే గోదావరి--బనకచెర్ల చేపట్టాలని, వెలిగొండను బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లా చేయాలనేది ఆయన ఆలోచన. మన దిగువన ఉన్న నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీళ్లివ్వాల్సిందే. కానీ నాగార్జు సాగర్‌కు దిగువనున్న మూసి, మున్నేరు, పాలేరు, వైరా నుంచి వచ్చే నీటిని ఉపయోగించుకుంటే కృష్ణా డెల్టాకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఎగువనున్న రాయలసీమ ప్రాంతానికే ప్రాజెక్టుల అవసరం. రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలి. అలాగే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి. రాయలసీమ ప్రాంతానికి ఎగువ నుంచి నీళ్లు తీసుకెళ్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అందుకే అంతకు ఎగువ ప్రాంతం నుంచి నీళ్లు తీసుకొచ్చేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. పాలమూరు, దిండి ప్రాజెక్టుల నుంచి రోజూ రెండు టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంటే, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా మనం రోజూ మూడు టీఎంసీల నీళ్లు తీసుకొచ్చేలా చర్యలు తీసుకున్నారు. అలాంటి జగనన్నకు రాయలసీమ నుంచి సీట్లు ఇవ్వలేదు. జగనన్న మళ్లీ వచ్చింటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి కాకుండా ఉండేదా?. తప్పు చేశాం...ఇరోజు ఇబ్బందులు పడుతున్నాం. రాయలసీమ జిల్లాలతో పాటు ఒంగోలు, నెల్లూరు జిల్లాల ప్రాంతాల్లో శ్రీశైలం ఆధారిత ప్రాజెక్టుల పట్ల చిత్తశుద్ధి ఉన్నది వైఎస్ కుటుంబానికే. రాజశేఖర్‌రెడ్డి మొదలుపెట్టిన ప్రాజెక్టులన్నీ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేస్తారు. మరోమారు వైఎస్ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుని పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుందాం. పోరాటాలు చేయాలి. పాదయాత్రలు చేయాలి. కేసులు పెట్టించుకోవాలి. లాఠీ దెబ్బలు తినాలి. జైళ్లకు పోవాలి ఇలా ఏమీ జరగంది ప్రాజెక్టులు రావు..నీళ్లు రావు. ముఖ్యంగా యువత ముందుకు రావాలి. యువత నిర్వీర్యం కాకూడదు. సోషల్ మీడియా ఉచ్చులో పడిపోకూడదు. నీటి కోసం పోరాడాలి. నీళ్లుంటేనే నాగరికత ఉంటాది. నాగరికత ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది. పార్టీలకు అతీతంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడవాలి. ఆయనను గెలిపించుకోవాలి.

చంద్రబాబు నాయుడు ఏరోజూ కూడా రైతుల గురించి కాని, ప్రాజెక్టుల గురించి కాని ఆలోచించలేదు. రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టుల పనులు జరగకుండా ఆపుతూ వచ్చాడు. అభివృద్ధి ముసుగులో అమరావతిలో చంద్రబాబు దోపిడీ చేస్తున్నారు. ల్యాండ్ పూలింగ్‌తో 7 లక్షల కోట్లు దోపిడీ పన్నాగం రచించారు. జగనన్న చెప్పినట్లు ప్రభుత్వ భూముల్లో రాజధాని నిర్మించి ఉంటే 7 లక్షల కోట్లు రాష్ట్రానికి ఆదాయం వచ్చేది

## ఎన్డీఏ కూటమి నేతల సమక్షంలో పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ



ధర్మవరం, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

ధర్మవరం రూరల్ మండలం రావులచెరువు గ్రామంలో ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించనున్న పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో, సభా ఏర్పాట్లను హరీష్ బాబు గురువారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మవరం రూరల్ మండల ఎంఆర్ఓ సురేష్ తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వేదిక ఏర్పాటు, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ ఏర్పాట్లు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రైతులు సౌకర్యవంతంగా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని హరీష్ బాబు అధికారులకు సూచించారు. కార్యక్రమం ప్రశాంతంగా, క్రమబద్ధంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి అంశాన్ని జాగ్రత్తగా అమలు చేయాలని తెలిపారు.

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం రైతులకు భరోసా కల్పించే కీలకమైన కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. అధికారులు, నాయకులు సమిష్టిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్ర, పోతుకుంట రాజు, లక్ష్మీనారాయణ, నేలకోట రాము, నేలకోట తండా చిరు, టీడీపీ నాయకులు చెన్నారెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రాయలసీమ లిఫ్ట్ తో పాటు హంద్రీనీవా కోసమూ పోరాడదాం



అనంతపురం, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఇష్టా రాజ్యంగా ప్రాజెక్టులు కట్టి శ్రీశైలం ప్రాజెక్టులో 780 నుంచి 800 అడుగుల నీటిమట్టం నుంచే నీటిని తోడేస్తున్నారు

వైయస్ జగన్ సీఎం అయిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించి 800 అడుగుల నుంచే నీటిని తరలించేలా చర్యలు తీసుకున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 80000 క్యూసెక్కులకు పెంచిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిది,2024 మే నెల వరకు రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు జరిగాయి. 2024 జూన్ 12వ తేదీన చంద్రబాబు సీఎం అయ్యాక రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపివేశారు. ఎన్జిటి (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) అభ్యంతరాలతోనే పనులు ఆపేసారని అంతా అనుకున్నారు. కానీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో లోపాయికారి ఒప్పందంతోనే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రహస్యంగా నిలిపివేశారు. తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మన కళ్ళ ముందరే.. మనం ఎన్నుకున్న ముఖ్యమంత్రి.. మనకు అన్యాయం చేస్తుంటే మనం చూస్తూ ఉండాలా? మనకోసం, మన భవిష్యత్తు కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం తాగు, సాగునీరు అవసరాలకు రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆవశ్యకత ఎంతైనా ఉంది. హంద్రీనీవా ప్రాజెక్టును ఎన్టీ రామారావు 40 టీఎంసీలతో చేపడితే చంద్రబాబు సీఎం అయ్యాక 5 టీఎంసీలకు కుదించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయ్యాక 2005లో రాయలసీమలో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా హంద్రీనీవా ను 40 టీఎంసీల సామర్థ్యంతో చేపట్టారు. వైయస్ రాజశేఖరరెడ్డి కృషితోనే 2012 నుంచి కృష్ణా జలాలు రాయలసీమకు వస్తున్నాయి. కానీ ఈరోజుకి అనుకున్న మేరకు ఆయకట్టుకు మీరు అందించలేని పరిస్థితి ఉంది. వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక హంద్రీనీవా సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కుల నుంచి 6300 పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. టెండర్లు కూడా పూర్తయ్యాయి. 2024 లో చంద్రబాబు మరోసారి సీఎం అయ్యాక 6300 క్యూసెక్కులను తగ్గించి మరోసారి 3850 క్యూసెక్కులకే పరిమితం చేశారు. రూ.690 కోట్లు ఖర్చుపెట్టి జీడిపల్లి వరకు తొలి దశ పనులు చేశారు.. మరో రూ .2000 కోట్లు ఖర్చుపెట్టి కుప్పం వరకు లైనింగ్ పనులు చేపట్టారు. దీనివల్ల భవిష్యత్తులో హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే అవకాశం లేకుండా చేసే పరిస్థితి తెచ్చారు. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా రాయలసీమ జిల్లాలకు కూడా అన్యాయం జరిగే పరిస్థితి వచ్చింది.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు హంద్రీనీవా విస్తరణ పై కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయాలి. సజ్జల రామకృష్ణారెడ్డి గారు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు ఈ విషయం పై నిర్ణయం తీసుకోండి. రాయలసీమలోని ప్రజా ప్రతినిధులు అంతా కలిసి పోరాటం చేద్దాం శ్రీశైలం నుంచి హంద్రీనీవా ద్వారా 40 రోజుల్లో 40 టీఎంసీలు తీసుకొచ్చేలా ఉద్యమం చేయాలి. ఇది జరగాలంటే 11 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా పనులు చేపట్టేలా ఉద్యమం చేయాలని కోరుతున్నా. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు చేస్తామనే దానికన్నా.. ఇప్పుడు ఈ ప్రభుత్వం పైనే ఒత్తిడి పెంచుదాం. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించని పక్షంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవా సామర్థ్యాన్ని పెంచే చర్యలు తీసుకుందాం.

## త్వరలో అనంతపురం నగరానికి 10సిటీ సర్వీస్ బస్సులు ఆర్ఎం ఆఫీస్ కు భూమి పూజ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

ఏప్రిల్, మే నెలలో అనంతపురం జిల్లాకు నూతన ఆర్టీసీ బస్సులు రాబోతున్నాయని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రీజినల్ మేనేజర్ కార్యాలయానికి వారు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం, డిఎంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఆర్ఎం కార్యాలయం పెండింగ్ లో ఉందని.. దీనిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఛైర్మన్ పూల నాగరాజు రెండు కోట్లు నిధులు తీసుకొచ్చి నిర్మాణం చేపట్టారన్నారు. వైసిపి హయాంలో అసలు ఆర్టీసీ గురించి ఏ రోజు పట్టించుకోలేదన్నారు. నాగరాజు ఛైర్మన్ అయ్యాక 20 కోట్లతో రీజన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ బస్టాండ్లలో పరిస్థితులు పూర్తిగా మారాయన్నారు. ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతపురం నగరంలో జనాభా పెరుగుతున్న దృష్ట్యా 10 సిటీ సర్వీసులు తీసుకురాబోతున్నామని.. ఇందుకు పది ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించినట్లు తెలిపారు. మరోవైపు ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఆర్టీసీని పూర్తిగా నిర్వీర్యం చేశారని.. ఉద్యోగుల గురించి గానీ ప్రయాణికుల సౌకర్యాలు గురించి పట్టించుకోలేదన్నారు. తమ రీజన్ పరిధిలో తాను ఛైర్మన్ గా వచ్చినప్పటి నుంచే 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. ప్రయాణికులు ఎక్కడా ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని అదే సమయంలో ఉద్యోగుల సమస్యలు కూడా దీర్ఘకాలికంగా ఉన్న వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు

## ఎంకే ఆగ్రోటెక్ కంపెనీ ద్వారా రైతులకు ఉచితంగా పామ్ ఆయిల్ మొక్కలు పంపిణీ



కూడేరు, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

కూడేరు మండలం ఉదిరిపికొండ తండా గ్రామం నందు ఆయిల్ ఫామ్ సాగుపై ఉద్యానవన అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారిని ఉమాదేవి మాట్లాడుతూ హార్టికల్చర్ నుంచి కూడేరు మండలంలో ఆయిల్ ఫామ్ మొక్కలు ఎంకే అగ్రోటెక్ కంపెనీ ద్వారా రైతులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. మరియు హార్టికల్చర్ నుంచి1.0 హెక్టర్ కు గాను మెయింటెనెన్స్ 5250 రూ. ఇవ్వడం జరుగుతుంది. మరియు అంతర పంటకు కూడా 5250రూ . ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా ఈ పంటకు పెట్టుబడులు చాలా తక్కువ మరియు మార్కెటింగ్ గురించి వివరణ ఇవ్వడం జరిగినది. మరియు ఏ డి హెచ్ దేవానంద్ మాట్లాడుతూ పంటకు వచ్చే తెగుళ్లు చీడపీడలు సమస్యల గురించి వివరించి మరియు పంటను ఎలా సాగు చేయాలి అనేది వివరణ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఆ గ్రామంలో ఏఏ పంటలు సాగు చేశారు. అడిగి తెలుసుకుని వాటి నుంచి వచ్చే తెగుళ్లు చీడపీడ సమస్యలు గురించి వివరించారు మరియు మండల ఉద్యానవన అధికారిని యామిని ప్రసంగిస్తూ పంట దిగుబడులు పంట సస్యరక్షణ గురించి తదితర అంశాల గురించి వివరించారు. అలాగే పామాయిల్ పంట సాగు చేసిన శంకర్ నాయక్ రైతుతో కూడా పామాయిల్ పంట గురించి మాట్లాడించడం జరిగినది. వారు పామాయిల్ పంట సాగు ఎంత సులభము లాభాదాయకము పెట్టుబడి తక్కువ అని తెలియపరిచారు. ఈ కార్యక్రమము కు విహెచ్ఎ కీర్తి ఎంకే అగ్రోటెక్ సిబ్బంది సుమంత్ మాట్లాడుతూ రైతులకు ఎకరాకు 48 మొక్కలు పడతాయి మూడున్నర సంవత్సరం కు పంట చేతికి రావడం జరుగుతుంది. ఇది సంవత్సరం పొడవున పంట పామాయిల్ సాగు చాలా సులభం లాభదాయకము మార్కెటింగ్ కూడా కంపెనీ నుండి చేయడం జరుగుతుందని మరియు కంపెనీ రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారిని యామిని మరియు కార్డ్ స్వచ్ఛంద సంస్థ మరియు రైతులు పాల్గొనడం జరిగినది

## అనంతపురం రూరల్ కురుగుంట గ్రామంలో 171 మంది పేదలకు ఇచ్చిన పట్టాలపై వెంటనే కొలతలు వేయాలి



అనంతపురం, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

.అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామ పరిధిలోని సర్వే నెం. 41/1 లో ప్రభుత్వం 2010 సంవత్సరంలో 171 మంది యం. ఆర్. పి. ఎస్. కార్యకర్తలకు పేదల గృహావసరాల కోసం పట్టాలు మంజూరు చేసింది. అయితే ఇప్పటి వరకు ఆ పట్టాల భూములకు సరైన కొలతలు వేయకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఈ విషయమై 29-10-2025 న జరిగిన ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ ఌ మానిటరింగ్ కమిటీ సమావేశంలో అనంతపురం గౌరవ ఆర్.డి.ఓ , లే అవుట్ వేసి భూములకు కొలతలు వేయించి లబ్ధిదారులకు అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే జిల్లా కలెక్టర్ గారికి తెలియజేసి అనంతరం చర్యలు చేపడతామని ఆర్.డి.ఓ. చెప్పినందున, ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ప్రభుత్వం అధికారికంగా పట్టాలు ఇచ్చినప్పటికీ భూములు అందకపోవడం అన్యాయం. కావున అనంతపురం జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని సర్వే నెం. 41/1 లోని భూములకు మారు కొలతలు వేయించి, నూటా డెబ్బైఒక్కటి మంది లబ్ధిదారులకు వారి పట్టా స్థలాలను వెంటనే అప్పగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మరిప్స్ మరియు ఎస్. సి/ఎస్. టీ విజిలెన్స్ ఌ మానిటరింగ్ కమిటీ డిమాండ్ చేస్తున్నాయి. లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాలు కొనసాగుతాయని హెచ్చరిస్తున్నాము.

## ఉపాధి హామీ పనులు కల్పించాలి



యాడి,కి ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

జాబ్ కార్డు ఉన్నప్పటికీ గత పది నెలలుగా ఉపాధి హామీ పనులకు పిలవడం లేదని యాడికి మండల కేంద్రంలోని కొండకింద వీధి కాలనీ ప్రజలు గురువారం ఎంపీడీఓ వీరరాజుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ మండల కన్వీనర్ వద్ది రాజశేఖర్, బీజేపీ నాయకులతో కలిసి కార్యాలయానికి చేరుకుని అధికారులను ప్రశ్నించారు. సమస్యపై స్పందించిన ఎంపీడీఓ వీరరాజు, ఉపాధి హామీ ఏపీఓ మద్దిలేటి, టీఏ, డీఏలను పిలిపించి కాలనీ ప్రజల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఏపీఓ మద్దిలేటి మాట్లాడుతూ వచ్చే సోమవారం నుంచి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీకి పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారు

## యాడికిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి



యాడికి, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీలో చందనకు పోయే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువల్లో పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించే పనులు తక్షణమే చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టి, బురద వల్ల స్థానిక కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఈ విషయాన్ని వెంటనే ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి గారికి తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే గారు యాడికిలో ఎక్కడైనా కాలువల్లో పేరుకుపోయిన మట్టి, బురదను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించి, మినీ జెసిపిని పంపించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ యాడికిలో కాలువలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కూన వెంకటస్వామి, చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి, నంద్యాల రామాంజనేయులు, వంకం నాగరాజు, వసంతం ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి వెళ్లిన వైసీపీ నాయకులు



యాడికి, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

తాడిపత్రి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు యాడికి వైసిపి మండల కన్వీనర్ ఎం సంజీవ రాయుడు ఆధ్వర్యంలో గురువారం చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమ సమావేశానికి యాడికి మండల వైసీపీ నాయకులు వెళ్లారు. ఈ సమావేశానికి తూట్రాళ్లపల్లి బోరెడ్డి రామకృష్ణారెడ్డి, రామరాజుపల్లి పెయ్యల మనోహరరెడ్డి, బుజ్జి, రాయలచెరువు ముచ్చుమారి బ్రహ్మానందరెడ్డి, వేలూరు జగదీశ్వర నాయుడు తదితర వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘువేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో అనంతపురం జిల్లాకు చెందిన యేసుక్రీస్తు విడుదల పరిచర్యలు మినిస్ట్రీస్ నిర్వాహకుడు బాలరాజు అన్నదానం నిర్వహించారు. వార్తాపత్రికలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా అగాపే ఆశ్రమంలో వృద్ధులకు అందిస్తున్న సేవలను చూసి ప్రేరణ పొందిన బాలరాజు ఆశ్రమాన్ని ప్రేమించి తన వంతుగా సహాయం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు భోజనం ఏర్పాటు చేయడంతో పాటు నిత్యవసర సరుకులను కూడా పంపిణీ చేశారు. అగాపే ఆశ్రమం ద్వారా వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వారి బాగోగులు చూసుకుంటున్న సేవా కార్యక్రమాలను అభినందించిన బాలరాజు సేవాభావాన్ని ఆశ్రమ వ్యవస్థాపకుడు బత్తల ప్రసాద్‌తో పాటు ఆశ్రమ సిబ్బంది, వృద్ధులు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బాలరాజుకి, ఆయన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ చేతుల మీదుగా క్రీడా దుస్తులు పంపిణీ





అనంతపురం, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

జిల్లా పోలీస్ స్పోర్ట్స్ ఉ గేమ్స్ మీట్ సందర్భంగా రేపటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న క్రీడా పోటీలకు సంబంధించి పాల్గొనే జట్లకు అవసరమైన టీ షర్ట్స్, లోయర్లు, క్యాప్‌లు సిద్ధం చేయడం జరిగింది. ఈ క్రీడా దుస్తులను జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఖూూ గారి చేతుల మీదుగా అందజేశారు. సబ్ డివిజన్ వారీగా పోటీల్లో పాల్గొనే ఆటగాళ్లు, క్రీడాకారులకు ప్రత్యేక డ్రెస్ కోడ్ కేటాయించి, ఆ ప్రకారంగానే దుస్తులు తయారు చేయించగా, వాటిని సంబంధిత సబ్ డివిజన్ల టీం కెప్టెన్లకు ఎస్పీ గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు జట్టు భావనను, క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లా పోలీస్ సిబ్బంది క్రీడల్లో చురుకుగా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు

## వెలుగని వీధి దీపాలు అంధకారంలో కూడేరు టౌన్

కూడేరు, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వల్ల కూడేరు టౌన్ అంధకారంగా మారిపోయింది. దాంతో మండల కేంద్రంలోని ఒక రెండు మూడు నెలలుగా వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన రహదారుల్లో కేవలం వాణిజ్య షాపుల్లో లైట్లు, సొంత ఇంటి ముందర వేసుకున్నటువంటి లైట్లుతో కాలం వెల్లుబుచ్చుతున్నరే తప్ప చూద్దామంటే వీదీ లైట్లు వెలగడం లేదు దాంతో సమయం రాత్రి 9 గంటల దాటిన తర్వాత అంధకారంగా దర్శనమిస్తోందని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న రోజున సాయంత్రం శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయానికి వెళ్ళు దారిలో వీధి దీపాలు లేకపోవడం వల్ల చీకట్లో గుర్తు తెలియని వాహనం దేవాలయానికి సంబంధించిన ఆవును గుద్దడం వల్ల అక్కడికక్కడే చనిపోవడం కూడా జరిగింది. అంతటి పెద్ద ఆవులే





వాహనదారులకు చీకట్లో కనిపించడం వల్ల ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. ప్రధాన వీధులన్నీ అంధకారంగా తయారు కావడంతో స్థానిక ప్రజలు, బాటసారులు తమ అవసరాల నిమిత్తం చీకట్లో బయటికి రావాలంటే భయపడుతున్నారు. ఇంత అంధకారంలో ఉన్నప్పటికీ పంచాయతీ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ కనీసం పట్టించుకోవడంలేదని ప్రజల ఒకరికొకరు బహిరంగంగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది.

## యాడికి మండల పంచాయతీ అభివృద్ధి అధికారులను అభినందించిన అడిషనల్ కమిషనర్

యాడికి, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

ఐవీఆర్ఎస్ కాల్స్ నిర్వహణలో అనంతపురం జిల్లాలో రెండవ స్థానం సాధించిన యాడికి మండల డిప్యూటీ ఎంపీడీవో శశికళతో పాటు మరియు యాడికి మండల పంచాయతీ అభివృద్ధి అధికారులను అడిషనల్ కమిషనర్ సుధాకర్ అభినందించారు. ఈ సందర్భంగా అనంతపురంలోని జేఎన్టీయూ ఆడిటోరియంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా అందించడంలో ఐవీఆర్ఎస్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ విధానాన్ని సమర్థంగా అమలు చేసి జిల్లాకు గౌరవం తీసుకువచ్చిన డిప్యూటీ ఎంపీడీవో శశికళతో పాటు యాడికి మండల పంచాయతీ అభివృద్ధి అధికారులు అభినందనీయులని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను సమయానికి నమోదు చేసి,వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం వల్లే ఈ సాధ్యిలో ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.





భవిష్యత్తులో మరింత మెరుగైన పనితీరుతో ప్రథమ స్థానాన్ని సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ ప్రతినిధులు, యాడికి మండల పంచాయతీ అభివృద్ధి అధికారులు సాయి అరుణ్ కుమార్, వెంకటరామిరెడ్డి, రామిరెడ్డి, వీణ, నజియా బేగం, నవనీత్,సురేష్,సుమలత,సుజాత, రాజేశ్వర్ రెడ్డి,వెంకటరాజు, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రము 90శాతము నిధులు రాష్టము10శాతము ఉపాదీహామీ పథకానికి నిధులను యధావిదిగా కేటాయించాలి

శింగనమల, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏపివ్యవసాయ కార్మిక సంఘం,ఏపి మహిళా సమైక్య పిలుపుమేరకు ఈనెల 1వ తారీకు నుండి 8వ తారీకు వరకు ప్రజా ఆందోళనలో భాగంగా సింగనమల మండలం సలకం చెరువు గ్రామ పరిధిలోని ఉపాధి హామీ శ్రామికుల పనులు పరిశీలించి వారితో సమావేశమై ఉపాధీహామీ పథకం పై కేంద్ర ప్రభుత్వ దాడిని నిరసిస్తూ రేపు 9 వ తారీకు పెద్ద ఎత్తున ఆందోళన అందులో భాగంగా ఏపీఓఆఫీసుల ముందు ధర్నాల కు తరలిరావాలని పిలుపునివ్వడమైనది.

ఈ సందర్భంగా సింగనమల సిపిఐ నియోజకవర్గ సహాయకార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ, గ్రామీణ కష్టజీవుల జీవనముకు ఎంతో ఉపయోగపడే మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీగ్యారంటీ పథకాన్ని నీరుగార్చాలని ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారాలు వేసి విధంగా ఈ పథకాన్ని రూపొందించడం జరిగినది దీని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం ఎందుకనగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే ఈ కొత్త పథకంలో 60 శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 40% నిధులు వెచ్చించాలని ఈ చట్టం రూపకల్పన చేయడమైనది దానివల్ల ఉపాధి పథకం అనేది పేదలకు కేంద్ర విధానాల వల్ల భారీ నష్టం కలుగుతుంది గతంలో కూలీలకు గడార్లు, గంపలు, పారలు, తార్పాలిన్లు మెడికల్ కిట్లు, అందించేవారు ఈ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవన్నీ అటకెక్కినాయి ఈ ప్రభుత్వముఈ పథకాన్ని తీసేయాలని కంకణం కట్టుకొని ప్రతి



సంవత్సరం కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించుకుంటూ పేదలనోట్లోమట్టికొడుతూ వస్తున్నది దీని వలన పేదల పైన క్రూరదాడి చేయడమే మోడీ ప్రభుత్వఎజెండా ఇప్పటికైనా కనువిప్పు కలిగి గతంలో వచ్చే నిధులు శాతాన్ని తగ్గించకుండా యధావిదంగా కొనసాగించాలి 200 రోజులు పని దినాన్ని పెంచాలి, కూలి 700 రూపాయలు ఇవ్వాలి, పని ప్రదేశాల్లో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేషియాఇవ్వాలని అనేకడిమాండ్లపైనఈనెల9వ తారీఖునజరిగే ఏ పి ఓ కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని ఉపాధి శ్రామికులంతా కదలి రావాలనిపిలుపునివ్వడమైనది.

ఈ కార్యక్రమములో సీపీఐమండలకార్యదర్శి మధుయాదవ్, సీపీఐ మండల సహాయకార్యదర్శి, చేనేతమధు,వ్యవసాయకార్మికసంఘుముమండలఅధ్యక్షకార్యదర్శులుఓబులపతి,మునిస్వామి,భయన్న,కోనప్ప,రూప్లానాయక్,నాగలింగము,పాపన్న, లక్ష్మిదేవి,నల్లమ్మ, రాజమ్మ, కుళ్ళాయప్ప,సుంకన్న,మల్లేశు,కుళ్ళాయమ్మ, పెద్దక్క, తదితరులు పాల్గొనడమైనది

## కల్వర్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తాం

శింగనమల, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

సింగనమల మండలం కల్లుమడి నుంచి గుమ్మేపల్లి గ్రామానికి వచ్చే పి ఆర్. రోడ్డు కల్లుమడి గ్రామం వద్ద కల్వర్టు పూర్తిగా కూలిపోవడంతో గుమ్మేపల్లి కల్లుమడి గ్రామలప్రజలకు పూర్తి ఇబ్బంది కలగడంతో సమస్యను ఎంపీడీవో భాస్కర్ మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వా కార్యదర్శి దేగల కృష్ణమూర్తి సింగనమల గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ తెలియజేయగా వెంటనే స్పందించి సంబంధిత పంచాయతీరాజ్ డిఇ క్రిష్ణ జ్యోతి కల్లుమడి గుమ్మేపల్లి రోడ్డు కల్వర్టు దెబ్బతిన్న ప్రదేశానికి పంపడం జరిగింది. దీనిపై డిఇ పరిశీలించి సమస్యను ఎమ్మెల్యే తెలియజేయగా 15వ ఆర్థిక సంఘం నిధులు క్రింద ( గ్రామపంచాయతీ నిధులు ) కల్వర్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామని రెండు రోజులలో సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని సింగనమల గౌరవ



శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ కల్లుమడి మరియు గుమ్మేపల్లి గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ కృష్ణ జ్యోతి రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పంచాయతీ సచివాలయ సెక్రెటరీ నీలావతి కల్లుమడి కొండయ్య దేగల శ్రీనివాసులు భాస్కర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 20వ డివిజన్ తెలుగుదేశం కార్యకర్తల సమావేశం



అనంతపురం, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు తెలుగుదేశం క్యాంపు కార్యాలయం నందు అనంతపురం అర్బన్ యం. యల్. ఏ..శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్న గారి ఆదేశాల మేరకు ఇరువై వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకురాలు మాజీ కో ఆప్షన్ సభ్యురాలు షరీన, క్లస్టర్ ఇంచార్జ్ లక్ష్మీ నరసింహ మరియు ఇరువై వ డివిజన్ ఇంచార్జ్ ఇమ్రాన్ షేక్ గారి ఆధ్వర్యంలో ఫాగ్గింగ్ చేయించడం జరిగింది.

ఇందుకుగాను మన యువ నేత దగ్గుపాటి అన్న గారికి ఇరువై వ డివిజన్ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో తారక రామ కొట్టాల యూనిట్ ఇంచార్జ్ బోయ కందుకూరు నాగరాజు మరియు ఇతర తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు పాలుగోన్నారు

## పెసలుబండ గ్రామంలో మారమ్మ అవ్వ దేవర కార్యక్రమం



ఆదోని, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)


భక్తిశ్రద్ధలతో పాల్గొన్న టిడిపి యువ నాయకులు కొంకా సిద్ధార్థ నాయుడు

పెసలుబండ గ్రామంలో నిర్వహించిన శ్రీ మారమ్మ అవ్వ దేవర మహోత్సవ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు కొంకా సిద్ధార్థ నాయుడు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ దేవత అయిన మారమ్మ అవ్వను ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సుఖసంతోషాలు, శాంతి భద్రతలు, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాల్లో భక్తులతో కలిసి ఉత్సవ వాతావరణాన్ని ఆస్వాదించారు.

గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ప్రజలతో మమేకమవుతున్న యువ నాయకుడు కొంకా సిద్ధార్థ నాయుడు పాల్గొనడం గ్రామస్థుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అమరాపురం మండల పరిశీలకులు గా వై సి గోవర్ధన్ రెడ్డి



మడకశిర, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

గౌరవనీయులైన మాజీ ముఖ్యమంత్రివర్యులు, పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషాశ్రీ చరణ్ గారి అనుమతితో, గౌరవ జిల్లా పరిశీలకులు శ్రీ రెడ్డప్పగారి రమేష్ రెడ్డి గారు మడకశిర నియోజకవర్గం, అమరాపురం మండల పరిశీలకులు గా వై సి గోవర్ధన్ రెడ్డి ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు పార్టీ బలోపేతానికి మరింత దోహదపడాలని ఆకాంక్షిస్తున్నాను. ఆలదపల్లి పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, తరుపున శుభాకాంక్షలు అన్న

## రోళ్ళ మండలం పరిశీలకులు గా యం.వాగేష్



మడకశిర, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

కూడేరు మండలం ఉదిరిపికొండ తండా గ్రామం నందు ఆయిల్ ఫామ్ సాగుపై ఈ రోజు గౌరవనీయులైన మాజీ ముఖ్యమంత్రివర్యులు, పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉషాశ్రీ చరణ్ అనుమతితో, గౌరవ జిల్లా పరిశీలకులు శ్రీ రెడ్డప్పగారి రమేష్ రెడ్డి గారు మడకశిర నియోజకవర్గం, రోళ్ళ మండలం పరిశీలకులు గా యం.వాగేష్ ని ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు పార్టీ బలోపేతానికి మరింత దోహదపడాలని ఆకాంక్షిస్తున్నాను

## వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమం





మడకశిర, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

పోతిరెడ్డిపాడు వద్ద జరిగిన భారీ బహిరంగ సభ సమావేశంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త యస్ ఎల్ ఈరలక్కప్ప గారు, రాష్ట్ర కుంచిటిగా వక్కలుగా సంఘం అధ్యక్షులు రంగే గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, పంచాయతీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి మడకశిర మండల కన్వీనర్ రామిరెడ్డి,మడకశిర నియోజకవర్గం బూత్ కన్వీనర్ మల్లికార్జున, లక్ష్మీనారాయణ,పార్టీ నాయకులు, కార్యకర్తలు

AP 4PG 6 - 2- 2026 FRIDAYqxp_Layout 1 06-02-2026 07:39 AM Page 3



## మెడికల్ కళాశాల నిర్మించలేని సీఎం గో బ్యాక్ ఆదోని రెవెన్యూ డివిజన్ ను జిల్లాగా ప్రకటించాలి - పీ డీ ఎస్ యూ

ఆదోని, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను నిర్మాణం చేయక ప్రైవేటీకరణ చేస్తున్న సీఎం గో బ్యాక్ అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్ అన్నారు.

ఆదోని పట్టణంలో పీ డీ ఎస్ యూ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, జిల్లా అధ్యక్షులు అఖండ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి కలుగొట్ల గ్రామంలో పర్యాటన చేస-్తున్నాడు. ఈ పర్యటన సందర్భంగా పీ డీ ఎస్ యూ గా సూటిగా ప్రశ్నిస్తున్నాం. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో శ్వేతా పత్రం విడుదల చేసి పర్యటన చేయండి లేకపోతే నిరసన వ్యక్తం చేస్తాం అన్నారు. ఆదోని లో ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణం గత ప్రభుత్వం 70% పూర్తి చేసింది కానీ ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమైందని రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదం తెలిపారని అన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపి రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి పర్యటన చేయాలనీ డిమాండ్ చేశారు. ఆదోని ను జిల్లా గా ప్రకటించాలని 80రోజులుగా ఉద్యమం నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోలేని స్థితిలో ఉన్నారని అన్నారు.




ఆదోని ను జిల్లా గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పత్తికొండ లో టమోటా జ్యూస్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని, మంత్రాలయంలో టూరిజం, పర్యాటన కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ విశ్వవిద్యాలయం కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం చేపట్టాలని అన్నారు. పశ్చిమ ప్రాంతంలో కరువు, వలసలు వెళుతున్న పట్టించుకోలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నది. ఈ వలసలు కరువు ఆపాలంటే ఆదోని జిల్లాగా ప్రకటించాలని లేనిపక్షంలో నిరసన వ్యక్తం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, అమర్,ఆశీఫ్, సిద్దు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తకు అండగా ముందడుగు ఆది కృష్ణమ్మ ప్రమాణ స్వీకార కార్యక్రమం

ఆదోని, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

ఈరోజు నా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఇది కేవలం ఒక హోదాను స్వీకరించిన సందర్భం కాదు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాల పట్ల,

పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాల పట్ల

నేను చేసిన బాధ్యతాయుతమైన ప్రజా ప్రమాణం.

ప్రమాణ స్వీకారానికి ముందు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి, ఆ మహనీయుడు చూపిన మార్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పాన్ని మరొకసారి స్పష్టంగా ప్రకటించాను. ఈ కార్యక్రమంలో పాల్గొని నా వెంటే బలంగా నిలిచిన

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు,మంత్రులు, టీజీ భరత్,ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కె. మీనాక్షి



నాయుడు,ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు,కోడువ-ూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కోడుమూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి, మీ అందరి మద్దతు నా పోరాటానికి ఇచ్చిన బలమైన హామీగా భావిస్తున్నాను. అలాగే చైర్మన్లు, డైరెక్టర్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,అహర్నిశలు శ్రమించే కార్యకర్తలు,పార్టీ అభిమానులు, నందమూరి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి నా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని చరిత్రగా మార్చిన మీ అందరే నా అసలైన శక్తి.

మీ నమ్మకాన్ని నేను వృథా చేయను. పార్టీ కోసం పోరాటం---నాకు అలవాటు.అన్యాయంపై ప్రశ్నించడం---నా సహజ ధైర్యం.కార్యకర్త గౌరవాన్ని కాపాడటం---నా మొదటి బాధ్యత. ఇక నుంచి కర్నూలు జిల్లా రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ స్వరం మరింత గట్టిగా వినిపిస్తుంది.కార్యకర్తకు అండగా,ప్రజలకు న్యాయంగా,పార్టీకి విశ్వాసంగా ఎప్పుడూ ముందుంటాను. ఇది హోదా కాదు...ఇది బాధ్యత. ఇది ఆరంభం మాత్రమే.

## శాంతి భద్రతల పరిరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట

పుట్టపర్తి , ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. పుట్టపర్తి ప్రశాంతి గ్రామ్ లోని ఎస్పీ కార్యాలయం ఆవరణంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల ద్వారా నియోజవర్గంలోని 5 పోలీస్టేషన్లకు బులోరో వాహనాలను సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లి సింధురా రెడ్డి మాట్లాడుతూ, ప్రశాంతికి నిలయమైన పుట్టపర్తి నియోజకవర్గం ప్రజల ప్రశాంతతకు చిరునామాగా నిలుస్తుందని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుట్టపర్తి ఆధ్యాత్మిక కేంద్రంలో పోలీసుల విధులు నిర్వహణ కత్తి మీద సాములాంటిదని పేర్కొన్నారు. ఈమధ్య జరిగిన సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను సత్యసాయి జిల్లా పోలీసులు కనీవినీ ఎరగని రీతిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎంతో ప్రశాంతంగా నిర్వహించిన ఘనత మన సత్యసాయి జిల్లా పోలీసులకు దక్కుతుందని అందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కు వారి పోలీస్ యంత్రాంగానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ శత జయంతి వేడుకలకు రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి దేశ ప్రధాని గవర్నర్లు దేశ విదేశాల నుంచి విచ్చేసిన ఎందరో ప్రముఖులు న్యాయమూర్తులు ,మరియు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ,కేంద్ర ,రాష్ట్ర మంత్రులు ఇక్కడికి విచ్చేశారని అలాంటి సమయంలో అహర్నిశలు శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేసి ఎంతో ఘనంగా ఈ ఉత్సవాలను నిర్వహించిన ఘనత మన ప్రభుత్వ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పోలీస్ రెవెన్యూ యంత్రాంగానికి దక్కిందని ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీ పడదని పేర్కొన్నారు. ముఖ్యంగా సత్య సాయి జిల్లా పోలీస్ యంత్రాంగానికి ఎంతో మంచి పేరు ఉందని అందుకు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తీసుకుంటున్న చర్యలే



కారణమన్నారు. సత్యసాయి పుట్టపర్తి జిల్లా ప్రజల పరిరక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎక్కడ ఎలాంటి సంఘటనలకు తావులేకుండా ప్రజల భద్రత కు పోలీసులు తగిన పాత్ర పోషిస్తారని అందుకు ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.అనంతరం సీఎస్ఆర్ నిధులు ఇచ్చిన దాతలు ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రాజీవ్ సాయి కృష్ణ బిల్డర్స్ కిట్టు బిల్డర్ ప్రదీప్ సాయి విఘ్నేశ్వర క్రషర్స్ నిర్వాహకులు సాయి కుమార్ రెడ్డి బిల్డర్ భువనేశ్వర్ రెడ్డి లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లు ప్రత్యేకంగా అభినందించి శాలువతో సన్మానించి సత్కరించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు శేఖర్ , రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ , జిల్లా టీడీపీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ , టీడీపీ నాయకులు కన్వీనర్లు బోయ రామాంజనేయులు , మల్లి రెడ్డి, శెట్టి వారి జయచంద్ర , వలిపి శ్రీనివాసులు రామకృష్ణ, మైలే శంకర్,విజయకుమార్ ,గోపాల్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి నియోజవర్గంలో 49 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, ఫిబ్రవరి 5 (అనంత ప్రభ)

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజవర్గంలోని 49 మందికి రూ.40 లక్షల 45వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఏ ఇబ్బంది వచ్చినా మీకు నేనున్నా అండగా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్ర ప్రజలకు ఒక నమ్మకాన్ని భరోసాను ఇస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచి ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. నియోజకవర్గం లో ఇప్పటివరకు రూ.3కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేసి పేదలను ఆర్థికంగా ఆదుకున్నట్టు తెలిపారు. కష్టసుఖాల్లో ప్రజలతో పాలుపంచుకొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ను కూటమి



ప్రభుత్వాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి నీ ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు, బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్,వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ , మల్లి రెడ్డి, శెట్టి వారి జయచంద్ర,గోపాల్ రెడ్డి, మైలే శంకర్ ,సింగిల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి,తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.









## సమ్మర్‌లో మీ ఇల్లు ఇలా క్లీన్ చేస్తే అలర్జీలు దూరం..

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి.

ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస-్తువుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

ఎండాకాలంలో ఎక్కువగా..

మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

ఇలా కాకుండా ఉండేందుకు..


మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.

చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

పెంపుడు జంతువులు ఉంటే..


ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కుల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.

ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాంతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com